www.eenadupratibha.net

# BOARD OF SECONDARY EDUCATION (AP)

## SUMMATIVE ASSESSMENT – II

## TENTH CLASS TELUGU MODEL PAPER

## PAPER - I

| సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | గరిష్ఠ మార్కులు: 40 |
|---|---|---|

సూచనలు: i) మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదువుకోవడానికి, మిగతా 2.30 గంటలు జవాబులు రాయడానికి సమయం కేటాయించారు.

ii) పార్టు – A ప్రశ్నలకు జవాబుపత్రంలో సమాధానాలు రాయాలి.

iii) పార్టు – B ప్రశ్నలకు అదే జవాబుపత్రంలో జవాబులు రాసి, జవాబు పత్రానికి జతచేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వాలి.

| సమయం: 2 గంటలు | పార్టు – A | మార్కులు: 30 |
|---|---|---|

**I. అవగాహన – ప్రతిస్పందన** **12 మార్కులు**

అ) 1. కింది పద్యాల్లో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి. 1 × 4 = 4

నీరము తప్తలోహమున నిల్చి యనామకమై నశించు నా
నీరము ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చు నా
నీరమె శుక్తిలోఁబడి మణిత్వము గాంచు సమంచిత ప్రభన్
పౌరుష వృత్తులిట్లధము మధ్యము నుత్తము గొల్చువారికిన్.

(లేదా)

వడిగొని ఱెకులుప్పతిల వాలిన కేసరముల్ దలిర్పఁ బు
ప్పొడి దలమెక్కి తేనియలు పొంగి తరంగలుఁగాఁ జెలంగి పైఁ
బడు నెలదేఁటిదాఁటులకుఁ బండువులై నవసౌరభంబులు
గ్గడువుగ నుల్లసిల్లె ఘనకైరవషండము నిండు వెన్నెలన్.

ఆ) 2. కింది పద్యాల్లో ఒకదాన్ని పాదభంగం లేకుండా పూరించి, భావాన్ని రాయండి. 1 × 4 = 4

శివ రాజంతట మేల్కుసుంగుఁదెరలో ....... మాతా! తప్పు సైరింపుమీ!

(లేదా)

తన దేశంబు స్వభాష నైజమతమున్ ..... దేవా! భక్త చింతామణీ!

ఇ) కింది గద్యాన్ని చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 × 1 = 4

చదువుకొన్న వాళ్లంతా తమ కష్టఫలాన్ని తింటూ పట్నాల్లో సౌఖ్యాలు అనుభవిస్తూ, కులుకుతూ ఉండటం చూసి పల్లెటూళ్లు కన్నీరు విడుస్తున్నవి. గ్రామోద్ధరణం అంటూ పత్రికల్లో రాసుకొంటే పనికాదు. ఉపన్యాసాలిస్తే పనికాదు. రోడ్ల వెంట మోటారు కార్లలో నాలుగుసార్లు తిరిగి నాలుగు వందలు భత్యాలు కొడితే పనికాదు. అవన్నీ రూపాయిని పదహారు చేత గుణించినట్లే వ్యర్థాలు. కాగితం మీద కోట్లు కోట్లు సంఖ్యలు వేసుకొని ఇంత ధనం ఉంది నాకు అని సంతోషించడం ఎట్లో అవన్నీ అట్లే. ఈ ఊహ ఆ క్షణంలో తట్టింది నాకు. ఆశ్చర్యం కలిగింది. ప్రజా సముదాయం కోరే ప్రత్యక్ష ఫలం ఆడంబరం కాదు.


www.eenadupratibha.net

ప్రశ్నలు

**3.** పల్లెటూళ్ల కన్నీరు కార్చడానికి కారణం ఏమిటి?

**4.** ఏయే పనుల వల్ల 'గ్రామోద్ధరణ' కల నెరవేరదు?

**5.** 'గ్రామోద్ధరణం' పేరుతో చేసే పనులను రచయిత దేనితో పోల్చాడు?

**6.** రచయిత చేసిన ఏ ఊహ ఆశ్చర్యాన్ని కలిగించింది?

**II.** స్వీయ రచన: (18 మార్కులు)

ఈ) **కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి.** **4 × 2 = 8**

**7.** 'ధన్యుడు' – పాఠ్యభాగ రచయితను గురించి రాయండి.

**8.** 'ప్రబంధం' – ప్రక్రియను వివరించండి.

**9.** శివాజీ యవనకాంతపై చూపిన ఆదరాభిమానాలు ఎలాంటివి?

**10.** గోరంత దీపాలు కథలో కుర్రవాడు కృతజ్ఞతను ఎలా చూపాడు?

ఉ) **కింది ప్రశ్నలకు పది (లేదా) పన్నెండు వాక్యాల్లో సమాధానాలు రాయండి.** **2 × 5 = 10**

**11)** భిక్ష పాఠం ఆధారంగా వ్యాసుడి పాత్ర స్వభావాన్ని వివరించండి.

**(లేదా)**

'మాణిక్యవీణ' కవితలో మానవ జీవన ప్రస్థానాన్ని కవి ఎలా విశ్లేషించాడు?

**12)** రాజధానిగా అమరావతి గొప్పదనాన్ని గురించి రాయండి.

**(లేదా)**

శిశువుల పెంపకంలో పక్షులు – మానవులకు మధ్య పోలికలను తెలపండి.

## పార్టు - B

**III.** భాషాంశాలు (పదజాలం – వ్యాకరణం)

**కిందివాటికి సరైన జవాబును గుర్తించి, కుండలీకరణలో రాయండి.** **$20 \times \frac{1}{2} = 10$**

**1.** రుగ్మతలు లేని జీవితం ఆనందకరం ( )

(గీత గీసిన పదానికి అర్థం గుర్తించండి)

1) వ్యసనాలు 2) జబ్బులు 3) బాధలు 4) కష్టాలు

**2.** భారతదేశం సాధ్వీమ తల్లులకు పుట్టినిల్లు ( )

1) స్త్రీ 2) శక్తి 3) వీరనారి 4) పతివ్రత

**3.** దేహం శాశ్వతం కాదు (పర్యాయ పదాలను గుర్తించండి) ( )

1) శరీరం, తనువు 2) ప్రాణం, ఆత్మ 3) మనసు, బుద్ధి 4) ఆలోచన, తెలివి

**4.** 'అనుమానం' పెద్ద రోగం అంటారు మన పెద్దలు. ( )

(గీత గీసిన పదానికి పర్యాయ పదాలను గుర్తించండి)

1) ఆవేశం – ఆక్రోశం 2) ఆందోళన – ఆదేశం

3) ఆకలి – ఈప్సితం 4) సందేహం – సంశయం

**5.** 'పున్నామ నరకం నుంచి రక్షించేవాడు' ( )

(వ్యుత్పత్త్యర్థం గుర్తించండి)

1) ఋషి 2) పురుషుడు 3) దేవుడు 4) పుత్రుడు

**6.** ప్రపంచానికి నాథుడు. (వ్యుత్పత్త్యర్థం గుర్తించండి) ( )

1) బ్రహ్మ 2) విష్ణువు 3) విశ్వనాథుడు 4) ఇంద్రుడు

**7.** భారతీయ విజ్ఞానం ప్రపంచానికి వెలుగులను పంచింది. ( )

(గీత గీసిన పదానికి వికృతిని గుర్తించండి.)

1) విజ్ఞనము 2) విన్నణము 3) విజ్ఞాణము 4) విన్నాణము

**8.** వెలుగు దివ్వెల కాంతులే దీపావళి. ( )

(గీత గీసిన పదానికి ప్రకృతిని గుర్తించండి.)

1) దివ్వియ 2) దివ్వ 3) దీపం 4) దివ్యము

**9.** ధనవంతుని ఇంట సేవకులకు కొరత ఉండదు. ( )

(గీత గీసిన పదాలకు నానార్థ పదం గుర్తించండి.)

1) భాగ్యవంతుడు 2) అదృష్టవంతుడు 3) అర్థి 4) పండితుడు

**10.** మన పాలిట స్నేహితుడు సూర్యుడు ( )

(గీత గీసిన పదాలకు నానార్థ పదం గుర్తించండి.)

1) చంద్రుడు 2) ఇంద్రుడు 3) మిత్రుడు 4) భానుడు

**11.** విద్యార్థులకు విషయావగాహన కోసం సోదాహరణంగా చెప్పడం ఉత్తమం. ( )

(గీత గీసిన పదంలోని సంధిని గుర్తించండి.)

1) సవర్ణదీర్ఘ సంధి 2) గుణ సంధి 3) వృద్ధి సంధి 4) యణాదేశ సంధి

**12.** చారిత్రక ప్రదేశాలు చూపరులకు ఉత్సుకతను కలిగిస్తాయి. ( )

(గీత గీసిన పదాన్ని విడదీయండి.)

1) ప్రదేశ + ఆలు 2) ప్రదేశా + లు 3) ప్రదేశము + లు 4) ప్ర + దేశాలు

**13.** రాత్రియును పగలును శ్రమించినా పేదల కడుపులు నిండటం లేదు. ( )

(గీత గీసిన విగ్రహవాక్యానికి సమాసపదం గుర్తించండి.)

1) రాత్రిపగలు 2) రాత్రింబగళ్లు 3) రాత్రింపగళ్లు 4) రాత్రీపగలు

**14.** ప్రతి ఒక్కరూ యథాశక్తిగా దేశాభివృద్ధికై చేయూతనివ్వాలి. ( )

(గీత గీసిన పదం ఏ సమాసం? )

1) రూపక సమాసం 2) అవ్యయీభావ సమాసం

3) బహువ్రీహి సమాసం 4) ద్విగు సమాసం

**15.** 'చిక్కనిపాలపై మిసిమిc జెందిన మీcగడ పంచదారతో' ( )

(ఏ పద్యపాదమో గుర్తించండి. )

1) తేటగీతి 2) మత్తేభం 3) ఉత్పలమాల 4) ద్విపద

**16.** 'నీ కంటెన్ మతిహీనులే కటకటా! నీవార ముష్టింపచుల్ ( )

(పద్య పాదంలో గీత గీసిన పదం ఏ గుణమో గుర్తించండి.)

1) 'న'గణం 2) 'య'గణం 3) 'భ'గణం 4) 'త'గణం

**17.** 'అనుచున్ జేవుఱుమీఱు కన్నుఁగవతో నాస్పందితోష్ఠంబుతో' ( )

(పద్యపాదాన్ని గుర్తించండి.)

1) శార్దూలం 2) మత్తేభం 3) ఉత్పలమాల 4) చంపకమాల

**18.** "నగారా మోగిందా! నయాగారా దుమికిందా!" ( )

(పై వాక్యంలోని అలంకారాన్ని గుర్తించండి)

1) వృత్త్యనుప్రాసం 2) ఛేకానుప్రాసం 3) అంత్యానుప్రాసం 4) అతిశయోక్తి

**19.** 'ఉపమేయంలో ఉపమాన ధర్మాన్ని ఆరోపించడం' ఏ అలంకార లక్షణం? ( )

1) ఉపమాలంకారం 2) రూపకాలంకారం

3) ఉత్ప్రేక్షాలంకారం 4) అర్థాంతరన్యాసాలంకారం

**20.** 'పూర్వ పదంగా సంఖ్యా వాచకం ఉండటం' ఏ సమాస లక్షణం? ( )

1) ద్వంద్వ సమాసం 2) ద్విగు సమాసం

3) బహువ్రీహి సమాసం 4) అవధారణ పూర్వపద కర్మధారయ సమాసం

www.eenadupratibha.net

www.eenadupratibha.net